# నగరంలో స్తంభించిన ట్రాఫిక్

**నిద్రమత్తులో ట్రాఫిక్ వ్యవస్థ** | **ఒక సిగ్నల్‌నూ సరిగ్గా నిర్వహించలేని దుస్థితి**

ట్రాఫిక్‌లో గంటల తరబడి

చిక్కుకున్న అంబులెన్స్‌లు

క్షేత్ర స్థాయిలో సిబ్బంది ఉన్నా..

ప్రేక్షక పాత్రనే

బడా గణేశ్ భక్తులతో రద్దీ.. అంటూ

సమస్యను పక్కదోవ పట్టిస్తున్న పోలీసులు

కొత్త బాస్.. మీరైనా మా గోస

పట్టించుకోండి: సిటీ వాహనదారులు



సిటీబ్యూరో, సెప్టెంబర్ 9 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో ట్రాఫిక్‌తో ఎక్కడి జంక్షన్లు అక్కడే జామ్ అవుతున్నాయి. ఒక కిలోమీటర్‌కు గంట.. రెండు కిలోమీటర్లకు రెండు గంటల సమయం పడుతోంది. ఈ ట్రాఫిక్‌లో అంబులెన్స్‌లు సైతం గంటల తరబడి ఆగిపోతున్నాయి. అందులో ఉండే పేషెంట్లు విలవిల లాడుతున్నారు. దీనికి తోడు వినాయక నవరాత్రులు ఉండడంతో ఖైరతాబాద్‌లోని బడా గణేశ్‌ను దర్శించుకునేందుకు వచ్చి పోతున్న భక్తులతోనూ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతున్నది. ఖైరతాబాద్ బడా గణేశ్ వద్ద ట్రాఫిక్ రద్దీ ఉంటుందని ముందుగానే నోటిఫికేషన్ ఇచ్చామని.. ఏమి చేస్తామంటూ అక్కడున్న ట్రాఫిక్ పోలీసులు చేతులెత్తేస్తున్నారు. ఖైరతాబాద్ సిగ్నల్స్ వద్ద సరైన ఏర్పాట్లు చేయకపోవడం, సిగ్నల్ నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్లే సమస్య సోమవారం తీవ్రంగా మారింది.

## జంక్షన్లన్నీ జామ్..

హైదరాబాద్‌లో సోమవారం ఎక్కడి ట్రాఫిక్ అక్కడే స్తంభించింది. ప్రధానంగా మొజంజాహి మార్కెట్, నాంపల్లి, మెహిదీపట్నం, బంజారాహిల్స్, లక్డీకాపూల్, ఖైరతాబాద్, బేగంపేట, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లోని ట్రాఫిక్ జంక్షన్లన్నీ జామ్ అయ్యాయి. లక్డీకాపూల్ నుంచి ఖైరతాబాద్‌కు చేరుకోవడానికి గంటకు పైగానే సమయం పట్టింది. ఉదయం నుంచి రాత్రి వరకు ఇదే పరిస్థితి నెలకొంది. ఈ సమస్య ప్రధానంగా ఖైరతాబాద్ బడా గణేశ్ దర్శనం కోసం వచ్చే భక్తుల వల్ల వచ్చిందంటూ ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. లక్డీకాపూల్ నుంచి ఖైరతాబాద్ వైపు వెళ్లే భక్తులు మెట్రో స్టేషన్ పైనుంచి అవతలి వైపు వెళ్లాలని సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. చాలా మంది భక్తులు సూచనలకు అనుగుణంగానే వెళ్తున్నారు. మరికొందరు రోడ్డు దాటుతుండటంతో కొంత మేరకు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. నడుచుకుంటూ వెళ్లే ప్రజలకు మెట్లు పైనుంచి వెళ్లాలని సూచించే సిబ్బంది అక్కడ లేకపోవడంతో రోడ్డు దాటుతున్నారు. అయోధ్య జంక్షన్ నుంచి ఖైరతాబాద్‌కు వచ్చే దారిలో ట్రాఫిక్‌లో చిక్కుకుపోయిన ఒక అంబులెన్స్ గంటకుపైగా ఆ మార్గంలోనే ఉండిపోయింది. అయితే, ఈ అంబులెన్స్ ఖైరతాబాద్ రాగానే పోలీసులు రాంగ్‌రూట్‌లో తీసికెళ్లి దారి చూపించారు. ఖైరతాబాద్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను సరైన రీతిలో నిర్వహించకపోవడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందని వాహనదారులు పేర్కొన్నారు. ఈ ప్రభావం నిరంకారి వైపు, నెక్లెస్ రోడ్డు, రాజ్‌భవన్ రోడ్డు, అమీర్‌పేట నుంచి వచ్చే వాహనాలపై తీవ్రంగా పడిందన్నారు. దీంతో మూడు నాలుగు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. కొత్తగా సీపీగా బాధ్యతలు చేపట్టిన సీవీ ఆనంద్‌కు ట్రాఫిక్‌పై పూర్తి అవగాహన ఉన్నదని.. కనీసం మీరైనా ఈ ట్రాఫిక్‌ను చక్కబెట్టండి సారూ.. అంటూ వాహనదారులు కోరుతున్నారు.

## ఎందుకీ ట్రాఫిక్ చిక్కులు..!

ట్రాఫిక్ పోలీసులు కేవలం చలాన్లు వేయడానికే మాత్రమే పరిమితం.. అన్నట్లుగా ట్రై పోలీస్ కమిషనరేట్లలో వ్యవహరిస్తున్నారు. రోడ్లపైకి ప్రతినెలా సుమారు 35 వేల కొత్త వాహనాలు వస్తున్నాయి. గడిచిన పదేండ్ల కాలంలో పెరుగుతున్న వాహనాలకు అనుగుణంగా ట్రాఫిక్ పోలీసులు ఎప్పటికప్పుడు వ్యూహం మారుస్తూ సాఫీగా ట్రాఫిక్ సాగేందుకు చర్యలు చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హైదరాబాద్‌లో ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ట్రాఫిక్‌లో పనిచేసే వారికి 30 శాతం అదనపు జీతం ఇస్తున్నా.. అందుకు తగ్గట్టుగా ఎవరూ పనిచేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ట్రాఫిక్‌లో పని చేసే వారికి కష్టం ఎక్కువగా ఉంటుందని, వారు ఉత్సాహంగా పనిచేయాలంటే తప్పని సరిగా సిబ్బందికి ప్రోత్సాహకాలు ఇవ్వాలనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, నేడు ట్రాఫిక్‌లోకి వచ్చిన సిబ్బంది ఉదయం, సాయంత్రం చెరో రెండు గంటల పాటు అలా పనిచేస్తే సరిపోతుందనే ధోరణితో ఉంటూ ప్రజా సమస్యలను పక్కన పెట్టారు. ట్రాఫిక్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఉన్న ఇన్‌స్పెక్టర్.. ఆ పై స్థాయి అధికారులు సైతం తగిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

# ఫోన్ల ట్యాపింగ్ కేసులో..

# భుజంగరావు గైర్హాజరు

### ముగ్గురిని కోర్టులో హాజరుపర్చిన జైలు అధికారులు

నాంపల్లి కోర్టులు, సెప్టెంబర్ 9 (నమస్తే తెలంగాణ): ఫోన్ల ట్యాపింగ్ కేసులో క్యాంటినెంటల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భుజంగరావు కోర్టుకు గైర్హాజరయ్యాడు. దీంతో ఆయన తరఫు న్యాయవాది గైర్హాజరు పిటిషన్‌ను కోర్టుకు దాఖలు చేశారు. చికిత్సకు సంబంధించిన వైద్య రిపోర్టులను కోర్టుకు సమర్పించి.. విన్నవించుకోవడంతో కోర్టు అంగీకరించింది. ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై కొనసాగుతున్న నేపథ్యంలో మంగళవారం వెలువడే తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అదనంగా మరో 45 రోజుల గడువు పొడిగించాలని, శస్త్ర చికిత్స అనంతరం విశ్రాంతి అవసరమని వైద్యులు సలహా ఇచ్చారని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గుండెకు సంబంధిత నాళాల శస్త్ర చికిత్స నిమిత్తం అత్యవసర విభాగంలో చికిత్స కొనసాగుతున్నదని తెలిపారు. మిగతా అధికారులు ప్రణీత్‌రావు, తిరుపతన్న, రాధాకిషన్‌రావును సోమవారం జైలు అధికారులు కోర్టు ఎదుట హాజరు పర్చారు. అదనపు ఎస్పీ తిరుపతన్న బెయిల్ పిటిషన్ తెలంగాణ హైకోర్టులో పెండింగ్‌లో ఉంది.

## రాచకొండ ట్రాఫిక్ పోలీసుల టోపీ మారింది..!

### కొత్త క్యాపులను పంపిణీ చేసిన సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో: రాచకొండలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి కొత్త టోపీలు వచ్చాయి. అయితే, ఈసారి తేలికపాటిగా ఉండే టోపీలు అందుబాటులోకి తెచ్చారు. 500 మంది ట్రాఫిక్ సిబ్బందికి సోమవారం రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఈ కొత్త టోపీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసు సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే ట్రాఫిక్ సిబ్బంది రోజువారీ విధుల్లో పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్న కమిషనర్.. తక్షణమే స్పందించారు. ఎండలు, వర్షాలకు మరింత సౌకర్యంగా, రక్షణను అందించే ఉద్దేశంతో కొత్తగా రూపొందించిన టోపీలను ట్రాఫిక్ సిబ్బందికి అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో ట్రాఫిక్ సిబ్బందికి ఇచ్చిన హెల్మెట్ బరువు సుమారు 365 గ్రాములు ఉన్నదని, కొత్త టోపీల బరువు 165 గ్రాములు మాత్రమే ఉన్నట్టు సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు వేధిస్తున్నారంటూ..

### ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం

### ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు

### జీడిమెట్ల పోలీసుల వేధింపులే కారణమంటూ బంధువుల ఆరోపణ

### ఎలాంటి ఇబ్బందులకు గురి చేయలేదు: జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 9: ఓ ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో జీడిమెట్ల పోలీసులు విచారణ పేరుతో తీవ్రంగా వేధిస్తున్నారంటూ మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు, కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. కుత్బుల్లాపూర్ ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉంటున్న హనుమాన్ స్టీల్ వ్యాపారి. అతడు బెంగళూరుకు వెళ్లి, తిరిగి వచ్చే సరికి ఇంట్లో రూ.14 లక్షల నగదుతో పాటు వెండి అపహరణకు గురైందంటూ ఈ నెల 3న జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు తొలుత ఆ ఇంట్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి.. వ్యాపారి వద్ద పని చేసే కిషన్‌గా గుర్తించారు. కిషన్ దొంగతనం జరిగిన వెంటనే రాజస్థాన్‌కు పారిపోయాడు. పోలీసులు కాల్ డేటా ఆధారంగా రాజస్థాన్‌కు వెళ్లి కిషన్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి రూ.2. 75లక్షల నగదును రికవరీ చేశారు. మిగతా నగదు కోసం అతడిని ప్రశ్నించగా.. అశోక్(26), రాంలల్లా పేర్లు చెప్పాడు. అశోక్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. రాంలల్లా తన ఫోన్‌ను స్విచ్ఛాఫ్ చేసుకొని పరారయ్యాడు. అశోక్ ఒక్కడినే దొంగతనానికి బాధ్యుడిని చేస్తూ యజమాని, పోలీసులు ఇబ్బందులకు గురి చేశారు. దీంతో ఆదివారం పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలోని జేకే నగర్‌లో ఉన్న తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే సుచిత్రలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు

### జీడిమెట్ల పోలీసులపై బాధితుల ఫిర్యాదు

జీడిమెట్ల పోలీసులు పెట్టిన వేధింపుల వల్లే అశోక్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు బాధితుడి భార్యతో పాటు కుటుంబ సభ్యులు సోమవారం పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దొంగతనం కేసులో విచారణ పేరుతో తన భర్తను పోలీసులు దారుణంగా కొడుతున్నారని, ప్రస్తుతం ఆస్పత్రిలో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడని విలేకరులతో చెబుతూ కంటతడి పెట్టింది.

### ఇబ్బందులకు గురి చేయలేదు: ఇన్‌స్పెక్టర్

దొంగతనం కేసు విచారణలో అశోక్‌ను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయలేదని, కేవలం విచారించామని, ఆత్మహత్యాయత్నంతో తమకు ఎలాంటి సంబంధం లేదని జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. యజమాని, అశోక్ మధ్య సంభాషణ జరిగిందని, అతడు అశోక్‌పై ఒత్తిడి తెచ్చినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.



*హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సీవీ ఆనంద్‌ను సోమవారం హైదరాబాద్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు, సిటీ పోలీస్ కో ఆపరేటివ్ సొసైటీ సెక్రటరీ నల్లా శంకర్‌రెడ్డి, సొసైటీ ప్రతినిధులు జీఎంఎస్ విక్టర్, అసీఫ్ ఖాన్, నవీన్‌కుమార్, రత్న కుమారి, వినీత్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. – సిటీబ్యూరో*

# నేను ట్విట్టర్‌లో ఎలాంటి పోస్టులు పెట్టలేదు

### నాపై అక్రమ కేసు బనాయించారు

### సైబర్‌క్రైమ్ పోలీసుల నోటీసులకు బదులిచ్చిన దిలీప్

### విచారణకు సహకరిస్తా.. నాపై పెట్టిన కేసును తొలగించండి

సిటీబ్యూరో: ప్రజా సమస్యలపై పోరాడే గొంతులను కాంగ్రెస్ ప్రభుత్వం నొక్కేస్తూ, తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవడంలో భాగంగానే ఇటీవల దౌర్జన్యంగా డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ కొణతం దిలీప్‌ను హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు గురువారం అక్రమంగా అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ అరెస్టుపై టీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమనడంతో వెనక్కి తగ్గిన సైబర్‌క్రైమ్ పోలీసులు.. నాటకీయ పరిణామాల మధ్య 41 సీఆర్‌పీసీ నోటీసులిచ్చారు. తెలుగుస్క్రైబ్ అనే ట్విట్టర్ ఖాతా ద్వారా మత కలహాలు సృష్టించే విధంగా పోస్టు పెట్టారని, ఇది దిలీప్ నిర్వహిస్తున్న ట్విట్టర్ హ్యాండిల్ అని సైబర్‌క్రైమ్ పోలీసులు అక్రమ కేసు బనాయించారు. ఈ నేపథ్యంలోనే దిలీప్ సోమవారం బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రతినిధులు జక్కుల లక్ష్మణ్‌యాదవ్ తదితరులతో కలిసి సైబర్‌క్రైమ్ పోలీసులను కలిశారు. పోలీసులిచ్చిన నోటీసులకు ఆయన సమాధానమిచ్చారు. తాను ఎలాంటి పోస్టులు పెట్టలేదని, ఆ ట్విట్టర్ హ్యాండిలర్‌కు తనకు సంబంధం లేదన్నారు. పోలీసుల విచారణకు పూర్తిగా సహకరిస్తానని, తనపై పెట్టిన అక్రమ కేసును తొలగించాలన్నారు.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**ఓం శివదుర్గా జ్యోతిష్యం**

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085 NT-331742

**కేరళ ఆయుర్వేద పంచకర్మ**

★శ్రీ రామాంజనేయ కేరళ ఆయుర్వేద పంచకర్మ, పటాన్ చెరు, స్పైన్ (వెన్నుపూస) సమస్యలు, డిస్క్ ప్రాబ్లమ్స్, పర్మినెంట్ క్యూర్ చేయబడును. సంప్ర: డా. సి.హెచ్.రావ్, ఫోన్: 9441279624. NT-331761

**TRAINING**

★Boost your Career with Certified IT Trainers! We provide Software Training with Placement Assistance at ISAPI LEARN, Boduppal. Contact: 9059888044. NT-332526

**PACKERS & MOVERS**



★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-332636

**GOLD FINANCE**



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-332623

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి, మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9398709618. NT-333108

**BUSINESS OFFER**

★మంచి ప్రాఫిట్‌గల బిజినెస్‌కి బిస్కెట్స్ & జనరల్ ఐటమ్స్ హోల్‌సేల్ చేయడానికి ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్స్ కావలెను. 8106734546. NT-332644

**CHITS**

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25 లక్షలు, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899. NT-333101

**EDUCATION**

★MDS Admissions are available in all Specialties. Dental College in City, Hyderabad. Contact immediately: 9393166662, 8341736361. NT-333052

**TOURS & TRAVELS**



★మహాదేవ టూర్స్: 20/09 చార్‌ధామ్ 26 వేలు 12 క్షేత్రా; 06/11 కాశీ 16 వేలు 7 క్షేత్రా; 25/11 రామేశ్వరం 19 వేలు 25 క్షేత్రా; 20/11 కామాఖ్యా + ఖాశీ 13 క్షేత్రా 30 వేలు స్లీపర్ బస్సు. @ 9908844377. NT-336713

**OLD AGE HOME**



★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్, ఉప్పల్ మరియు ECIL- కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 8074327715. NT-331743

**PLOT FOR SALE**



★షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027. NT-331722

★ఔషాపూర్ & కేపాల్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్‌తో HMDA ప్రాజెక్ట్, 70% బ్యాంకు లోన్‌తో కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రదించండి: 9494810299. NT-339550

**PLOT FOR SALE**

★ఫ్యూచర్ సిటీ: కేవలం 8 లక్షలకే DTCP వెంచర్‌లో సామాన్యుడికి అందుబాటు ధరలో ప్లాట్ రేరా గేటెడ్. సంప్రదించండి: 9640878566. NT-336711

★విజయవాడ హైవే ఫేసింగ్, చౌటుప్పల్, RRR దగ్గర HMDA 17,500/- గజం, DTCP 8,500/- గజం మరియు ఫాంల్యాండ్స్ 121 గజాలు 6 లక్షలు మాత్రమే. ఫోన్: 8688114785. NT-331727

**HMDA PLOTS**

★ఔషాపూర్ కేపాల్ ఎయిమ్స్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ లేఔట్ & 70% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన మా HMDA ప్రాజెక్టులో ప్లాట్లు కొనే సువర్ణ అవకాశం. మొదటి 5 ప్లాట్ల బుకింగ్‌కు 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: శంకర్–9848028322. NT-336701

**WANTED**



★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ: 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9908305232. NT-333110

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుట కొరకు స్త్రీ, పురుషులు, గృహిణులు, రిటైర్డ్, వీఆర్ఎస్ మరియు ఎల్ఐసి వారు కావలెను. (పూర్తిరోజు), (కొంత సమయం). వయస్సుతోకానీ చదువుతోకానీ సంబంధం లేదు. అర్హత, అనుభవాన్నిబట్టి హోదా నిర్ణయించబడును. సంప్రదించండి: 8317650709. NT-336708

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16 K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640258899 / 9640468899. NT-331758-All

★ఇంట్లో ఇంటిపని, వంటపని చేయుటకు "ఆంధ్ర ఆడ వంట మనిషి" కావలెను. మంచి జీతం + ఫ్రీ ఫుడ్ + ఫ్రీ వసతి ఇవ్వబడును. ఫోన్: 9985168764. NT-331680

★Wanted Female Tele Callers for Reliance General insurance Company Chaitanyapuri, Dilsukh Naga.Min Qlf :Inter, Degree. ph.8125262615, 7989778391 NT-333115

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-075

**CHANGE OF NAME**

★I, PRASIDDH PRAKASH SETHIA, S/o. Prakash Sethia, R/o. Tolichowki, Golconda, Hyd-500 008. Changed My Name from PRASIDDH PRAKASH SETHIA to PRASIDDH SETHIA for Passport Purpose. NT-1276

★I, VYAKARANAM DURGA, W/o. Deshapathi Venugopalsharma, R/o. F-302, Lotus Block, Gardenia Towers, Jeedimetla, Secunderabad, Telangana. Changed My Name as DESHAPATHI DURGA for all the purposes. NT-331763

★I, CHERUKU KISHORE KUMAR, S/o. Cheruku Somanarsaiah, R/o. 1-36/18, Srinivas Nagar Colony, Medipally (Mdl.), Medchal-Malkajgiri Dist., TG. Changing My Son Name from CHERUKU VARUN to CHERUKU HARSHAVARDHAN, S/o. Cheruku Kishore Kumar. NT-335156

★I, HARSHITA SREENIVASRAO NANDIGAM, W/o. Narne Rudra Keerthan, Aged 26 Years, R/o. 8-2-674/6 to 10, F-101, Fortune Enclave, Road No. 12, Banjara Hills, Hyderabad-500 034, T.S. have Changed My Name from "HARSHITA SREENIVASRAO NANDIGAM" to "HARSHITA NANDIGAM NARNE". NT-335157

★I, GONGALLA INDIRA JYOTHI, W/o. Late G.Yella Vekateshwara Rao, R/o. 3-111/4/2, Ismail Khan Guda, Jayanagar Colony, Ghatkesar Mdl., Pocharam Municipality, Medchal-Malkajgiri-501 301. My Daughter Name wrongly Recorded as GONGALLA RITHIKA. But, correct Name is GONGALLA MANASVI for all future purposes. NT-331749

**RETIRED POLICE SUB INSPECTOR (SI) కావలెను.**

యాడ్ ఏజెన్సీ కోసం సబ్ ఇన్‌స్పెక్టర్ ర్యాంకులో రిటైర్డ్ పోలీసు అధికారిని కన్సల్టెంట్‌గా నియమించుకోడానికి వెతుకుతున్నాము. నెలవారీ వేతనం నెలకు రూ. 30,000/- నెలలో 10 రోజులు మాత్రమే పని దినాలు.

వివరాల కోసం సంప్రదించండి

Suryodaya Colony Near Kamineni Hospital, LB Nagar Hyderabad-500074 Cell: 8499000333

You Can Also Send your Details to hrsribalajiads@gmail.com

**CHANGE OF NAME**

★I, R RUPESH KUMAR AGARWAL, S/o. Satyanarayana, R/o. H.No. 8-2-293/82/L/64-C, Plot No. 64-C, MLA Colony, Road No. 12, Jubilee Hills, Hyderabad-500 034, Telangana. Changed My Name as RUPESH AGARWAL. NT-331766

**LOST**

★I, Mallavaram Chandana, W/o. Late Dyapa Shyamsunder Reddy, R/o. 12-13-485/1 and 2, Flat-401, Creative Mithravinda Manor, Nagarjunanagar Colony, Tarnaka, Hyderabad-17, Telangana has Lost My Indian Passport bearing No: L7868796 while shifting My home. If found, Contact: 9908018531. NT-98404

★I, MANTENA PADMA RAJU, S/o. Mantena Naga Raju, Aged about 48 years, Occ: Employee, R/o. 501, Plot No. 36, BR Mansion, Gouthami Enclave, Kondapur, Madhapur, Ranga Reddy District, T.S. had Lost the Original Property Documents Sale Deed of Agricultural Land admeasuring Ac. 4.11 Guntas in Survey No. 298, situated at Bachupally Village, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, T.S. Document bearing No. 1777 of 1996 while carrying the same in and around Bachupally to Bachupally X Roads. It was not traced out inspite of best efforts made by me. Finder may please Contact to Phone: 8106565218. NT-336714

★I, MANTENA PADMA RAJU, S/o. Mantena Naga Raju, Aged about 48 years, Occ: Employee, R/o. 507, Plot No. 36, BR Mansion, Gouthami Enclave, Kondapur, Madhapur, Ranga Reddy District, T.S. had Lost the Original Property Documents Sale Deed of Agmullural Land admeasuring Ac. 4.11 Guntas in Survey No. 298, situated at Bachupally Village, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, T.S. Document bearing No. 1774 of 1996 while carrying the same in and around Bachupally to Bachupally X Roads. It was not traced out inspite of best efforts made by me. Finder may please Contact to Phone: 8106565218. NT-336714

★I, NENAVATH SHANKER, S/o. Nenavath Kishan, R/o. 121/A, Navodaya Colony, Nallagandla, Serilingampally, R.R. Dist., declare that I have Lost My B.Tech in IT Degree Certificate with Enrollment No: IIT2009186. I have not willfully deposited it with anyone for employment, loan, or other purposes. If found, kindly return it to me. This declaration is made to acquire Duplicate Certificates from IIIT-Allahabad. Contact No: 9440681095. NT-333051

★I, S.VASANTHA LAXMI, W/o. S.Sreenivas, R/o. B1-359, BDL Township, Bhanur Vill, Patancheru (M), Medak Dist. Lost My Original Sale Deed Link Documents: 11830/2008 & 31348/2019, SRO Sangareddy while traveling June 2024 Beeramguda, Ameenpur Xerox Shop. If anyone found, pl. Call: 9494984137. NT-331748

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805 | ఎల్.బి.నగర్, వనస్థలిపురం : 9182777209 | అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126

మల్కాజిగిరి, E.C.I.L : 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204

కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205



**కెనరా బ్యాంక్** (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate

**MG రోడ్ శాఖ (13034)**
958, పార్క్‌లేన్, MG రోడ్, సికింద్రాబాద్–500003

**ఇ–వేలం అమ్మకం ప్రకటన**

**ఇ–వేలం తేది & సమయం: 25-09-2024న ఉ. 11.30 గం. నుండి మ. 12.30 గం. వరకు**
**బయానా దాఖలుకు చివరి తేది: 23-09-2024న సా. 5.00 గం. వరకు**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6), 9(1) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ–వేలం అమ్మకం ప్రకటన.**
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన, కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన విధంగా **కెనరా బ్యాంక్**కు బకాయిలు + దానిపై వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలను రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన"** విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**రుణగ్రహీత పేరు: రుణగ్రహీత(లు): మెసర్స్ HKI సొల్యూషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** ప్లాట్ నెం.37, ఇం.నెం.10–2–164–సి, రోడ్ నెం.2, వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్–500003, **మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ ఉజల కుమార్ (డైరెక్టర్) తండ్రి స్వర్గీయ ప్రసాద్ త్రిబేని,** ఫ్లాట్ నెం.ఎస్4, ప్లాట్ నెం.186, ప్రశాంతి ప్లాజా, శ్రీనివాస్ నగర్, హైదరాబాద్, తెలంగాణ–500062.
**31.07.2024 నాటికి మొత్తం బకాయి: 01.06.2024 నాటికి రూ. 36,39,318/– (ముప్పై ఆరు లక్షల ముప్పై తొమ్మిది వేల మూడు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు.
**స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ:** రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, కాప్రా మున్సిపాలిటి పరిధిలో, కాప్రా గ్రామం, శ్రీనివాస నగర్ హౌసింగ్ కాలనీ వద్ద గల, సర్వే నెం.470, 471, 472లో ప్లాట్ నెం.186పై నిర్మించబడిన, 439 చ.గజాలు విస్తీర్ణపు భూమిలో 35 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో సహా, (కామన్ ఏరియాలు కలిపి) 870 చ.అ. ప్లింత్ ఏరియాతో ప్రశాంత్ ప్లాజా లో మున్సిపల్ నెం.1–1–236/186/ఎస్4 కలిగిన రెండవ అంతస్తులో నివాస ఫ్లాట్ నెం.4 ఆస్తి యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: 30 అడుగుల వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నెం.199, తూర్పు: ప్లాట్ నెం.185, పడమర: ప్లాట్ నెం.187

**రిజర్వు ధర: రూ. 17,35,000/- బయానా : రూ. 1,73,500/- బిడ్ పెంపుదల : రూ. 25,000/-**

* బ్యాంకుకు తెలిసినంతవరకు ఎలాంటి తాకట్టు రుణభారాలు లేవు.
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ 9(1) క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ప్రకటన**
వేలం ఆన్‌లైన్ పోర్టల్ https://ebkray.in ద్వారా నిర్వహించబడును.
వేలం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు దర్శించండి: www.canarabank.com.
ఆస్తి విచారణ మరియు తనిఖీ కొరకు సంప్రదించండి బ్రాంచి: 040–27700270, ప్రాంతీయ కార్యాలయం: 9440492936

**తేది: 03-09-2024, ప్రదేశం: హైదరాబాద్** **సం/– అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

**కెనరా బ్యాంక్** (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate

**స్పెషలైజ్డ్ మిడ్ కార్పొరేట్ బ్రాంచ్ (4928)**
# డి.నెం. 6-3-1086, 1వ అంతస్తు, విస్టా గ్రాండ్ టవర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజీగూడ-500082, టెలి.నెం. 040-23436914/965, ఇ-మెయిల్: cb4928@canarabank.com

**అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ–వేలం అమ్మకం ప్రకటన.**

**M/s. మురుగన్ హాస్పిటల్స్,** 6–3–540/9, 6–3–540/9A, 6–3–540/10, 6–3–540/2, 540/3, 540/4, 540/8/1, 540/6, 540/5, 540/8, 540/7, పంజాగుట్ట, సోమాజీగూడ, హైదరాబాద్–500 082, ప్రాతినిధ్యం వహిస్తున్న దాని పార్టనర్లు మరియు హామీదారులు: **a) మేనేజింగ్ పార్టనర్: శ్రీ ఆలూరి బాలచందర్, b) శ్రీమతి పొట్టాబత్తిని తులసి, c) గుడుగుంట్ల అరుణ, d) పొట్టాబత్తిని బాలరత్నం** నుండి కెనరా బ్యాంక్, మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, సోమాజీగూడకు పూర్తి బకాయి రాబట్టుకునేంత వరకు **22-07-2024** నుండి భవిష్యత్ వడ్డీతో **రూ. 11,00,15,677.46** రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టిన, కెనరా బ్యాంక్, మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, సోమాజీగూడ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **25-09-2024** న విక్రయించబడతాయని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**వేలం తేది మరియు సమయం: 25-09-2024న ఉ॥ 11.30 గం. నుండి మ॥ 12.30 గం. వరకు**
**(అమ్మకం పూర్తయ్యే వరకు ప్రతిసారి 10 నిమిషాల వ్యవధి అపరిమిత పొడిగింపులతో)**
**బయానాను 24-09-2024న సా॥ 5.00 గం.లోగా డిపాజిట్ చేయాలి.**

**స్థిరాస్తుల వివరణ**

శ్రీమతి గుడుగుంట్ల అరుణ, భర్త: గుడుగుంట్ల శ్రీనివాస్ పేరున ఉన్న, తెలంగాణ, సికింద్రాబాద్ మున్సిపల్ సర్కిల్ నెం. 29, సీతాఫల్‌మండి రైల్వేస్టేషన్ దగ్గర, సీతాఫల్‌మండిలోని సర్వే నెం. 7 (పాత నెం. 194/P), 97 చ.గజాల విస్తీర్ణపు ప్లాట్ నెం. 1లో ఇంటి నెం. 12–10–63 & 12–10–64/1గల నివాసిత ఆస్తి యావత్తు యొక్క రిజిస్టర్డ్ EMT/MODTDతో భూమి మరియు భవనం (బ్యాంక్ యొక్క లాంఛనప్రాయ స్వాధీనంలో ఉన్నది). **సరిహద్దులు:** ఉత్తరం: 6'–0'' వెడల్పు లేన్, దక్షిణం: ప్లాట్ నెం. 4, తూర్పు: 15'–0'' వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నెం. 2.

**రిజర్వు ధర రూ. 48,43,000/- బయానా మొత్తం రూ. 4,84,300/-**

**లాట్ నెం. 2:** శ్రీ ఆలూరి బాలచందర్, తండ్రి: A.కృష్ణ పేరున ఉన్న తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, ఘనపూర్ గ్రామ పంచాయతీ, ఘనపూర్ గ్రామం, సర్వే నెం. 1106 (P) గల ఆవరణలో 44.90 చ.గజాల విస్తీర్ణపు UDS భూమితో ఎమరాల్డ్ హైట్స్ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్, బ్లాక్–A, మొదటి అంతస్తు, నెం. 106 గల నివాసిత ఫ్లాట్ యావత్తు యొక్క రిజిస్టర్డ్ EMT/MODTDతో భూమి మరియు భవనం (ఆస్తి బ్యాంక్ యొక్క భౌతిక స్వాధీనంలో ఉన్నది). **సరిహద్దులు: ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ. **భవనం సరిహద్దులు:** ఉత్తరం: రోడ్, దక్షిణం: రోడ్, తూర్పు: రోడ్ మరియు బ్లాక్–B, పడమర: రోడ్.

**రిజర్వు ధర రూ. 42,26,000/- బయానా మొత్తం రూ. 4,22,600/-**

**ఇతర నియమ నిబంధనలు: ఎ)** వెబ్‌సైట్ **https://ebkry.in** ద్వారా **"ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్"** ద్వారా మాత్రమే వేలం/బిడ్డింగ్ నిర్వహించబడుతుంది. ఇ–వేలం అమ్మకం ప్రొసీడింగ్స్ నందు పాల్గొనుటకు ముందుగా సవివర షరతుల కొరకు వెబ్‌సైట్‌ను చూడవలసిందిగా బిడ్డర్లను కోరడమైనది. **బి)** ఆస్తిని అధీకృత అధికారి ముందస్తు అపాయింట్‌మెంట్‌తో **20.09.2024న ఉ. 11.00 గం. మరియు సా. 4.00 గం.ల** మధ్య తనిఖీ చేసుకోవచ్చును. **సి)** రిజర్వు ధర కంటే ఎక్కువ ధరకు ఆస్తి విక్రయించబడుతుంది మరియు పాల్గొను బిడ్డర్లు వేలం ప్రక్రియ జరుగు సమయాన తమ ఆఫర్‌ను తదుపరి పెంచుకొనవచ్చు. **డి)** రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని కెనరా బ్యాంక్, మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, సోమాజీగూడ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా డిపాజిట్ చేయాలి లేదా కెనరా బ్యాంక్, మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, సోమాజీగూడ, హైదరాబాద్, అకౌంట్ నెం. 209272434 (ఇంటర్‌బ్యాంక్ ట్రాన్స్‌ఫర్‌గా పేమెంట్‌ను ఎంపిక చేయండి), కెనరా బ్యాంక్, IFSC కోడ్: CNRB0004928 అకౌంట్‌లో జమకు RTGS/NEFT/ ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా **24-09-2024న సా. 5.00 గం.ల లోగా** డిపాజిట్ చేయాలి. **ఇ)** కాగోరు బిడ్డర్లు ఒక చెల్లుబాటగు డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ మరియు ఇ–మెయిల్ చిరునామా కలిగి ఉండవలెను. డిజిటల్ సిగ్నేచర్‌కి సంబంధించి వివరాల కొరకు సంప్రదించండి: సర్వీసు ప్రొవైడరు **M/s PSB అలియన్స్ లిమిటెడ్ (ebkray),** వెబ్‌సైట్: **https://ebkray.in** సంప్రదించుటకు నెం.+91 7016716557, మొబైల్: 9510974587, **ఎఫ్)** బయానా మొత్తము చెల్లించిన తరువాత ఆసక్తిగల బిడ్డర్లు స్వయంగా లేదా ఇ–మెయిల్ ద్వారా కెనరా బ్యాంక్, మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, సోమాజీగూడకు **24–0–2024న సా. 5.00 గం.ల లోగా** దిగువ డాక్యుమెంట్స్/వివరముల కాపీలు దాఖలు చేయవలెను : i) బయానా మొత్తము కొరకు డిమాండు డ్రాఫ్టు/పే ఆర్డరు–ఒకవేళ RTGS/NEFT ద్వారా చెల్లించినచో UTR No.తో దానికి చెందిన అక్నాలెడ్జిమెంట్ రశీదు. ii) PAN కార్డు, ID రుజువు మరియు చిరునామా రుజువు ఫోటో కాపీలు, అయితే, గెలుపొందిన బిడ్డరు బిడ్ మొత్తంలో మిగులు 25%మును చెల్లించు సమయంలో బ్యాంకు వారికి ఈ డాక్యుమెంట్ల అసలును దాఖలు చేయవలెను. iii) బిడ్డర్ల పేరు, సంప్రదించు నెం. చిరునామా, E-mail ID. iv) ఆన్‌లైన్ ద్వారా బయానా వారికి వాపసు చేయుటకు బిడ్డరు బ్యాంక్ A/C వివరములు. **జి)** ఆసక్తిగల బిడ్డర్లు ఇ–వేలము సర్వీసు ప్రొవైడర్ **M/s PSB అలియన్స్ లిమిటెడ్ (ebkray),** వెబ్‌సైట్: **https://ebkray.in** సంప్రదించుటకు నెం.+91 7016716557, మొబైల్: 9510974587 వారిని సంప్రదించాలి. **హెచ్)** గెలుపొందని బిడ్డరుచే ధరావతు చేయబడిన బయానా వారికి వాపసు చేయబడును. బయానాపై ఎట్టి వడ్డీ చెల్లించబడదు. **ఐ)** వేలము పైన తెలిపిన విధంగా రిజర్వు ధర వద్ద ప్రారంభమౌతుంది. బిడ్డర్లు తమ ఆఫర్లను రూ. 1,00,000/– గుణకాలలో పెంచుకోవలెను. 'ఆన్‌లైన్' వేలము ముగియు సమయంలో అత్యధిక బిడ్డు (రిజర్వు ధరకు పైన) దాఖలు చేయు బిడ్డరు గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడును. సెక్యూర్డు క్రెడిటారు నిర్ధారణ మేరకు అమ్మకము గెలుపొందిన బిడ్డరు పేరున నిర్ధారించబడును. **జె)** గెలుపొందిన బిడ్డరుగా అతను/ఆమె ప్రకటించబడిన వెంటనే విక్రయ ధర యొక్క 25% (ఇదివరకే చెల్లించబడిన బయానా కలిపి) గెలుపొందిన బిడ్డరు జమ చేయవలసి ఉంటుంది మరియు మిగతా మొత్తాన్ని సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా విక్రయ ధృవీకరణ తేదీ నుండి 15 రోజుల్లోగా చెల్లించాల్సివుంటుంది. విక్రయ ధర చెల్లించుటలో ఒకవేళ గెలుపొందిన బిడ్డరు విఫలమైనచో అతని ద్వారా చేయబడిన డిపాజిట్ ఎటువంటి నోటీసు లేకుండా అధీకృత అధికారిచే స్వాధీనపరచుకొనబడుతుంది మరియు ఆస్తి తిరిగి అమ్మకానికి ఉంచబడుతుంది. **కె)** అమ్మకం మొత్తాలు రూ. 50.00 లక్షలు (యాభై లక్షల రూపాయలు) మరియు ఆపైన ఉంటే గెలుపొందిన బిడ్డరు అమ్మకం మొత్తాలపై 1% రేటు వంతున టిడియస్ తగ్గించాలి మరియు బ్యాంకుకు టిడియస్ సర్టిఫికెట్ ఒరిజినల్ రసీదు దాఖలు చేయాలి. **ఎల్)** వర్తించబడు విధంగా కన్వేయన్స్, స్టాంప్ డ్యూటీ/GST రిజిస్ట్రేషన్ చార్జీలు, వగైరా వంటి అన్ని చార్జీలను గెలుపొందిన బిడ్డరు మాత్రమే భరించాలి. గెలుపొందిన బిడ్డరు అన్ని చట్టబద్ధ / చట్టబద్ధం కాని బకాయిలు, పన్నులు, రేట్లు వగైరా భరించాలి. **ఎం)** ఎటువంటి కారణము చూపకుండానే ఇ–వేలాన్ని వాయిదావేయు/రద్దుచేయు లేదా ఇ–వేలం నిబంధనలను మరియు షరతులను మార్పుచేయు హక్కు అధీకృత అధికారికి కలదు. **ఎన్)** ఇంటర్నెట్ అందుబాటులో లేని బిడ్డర్లు ఇ–వేలంలో పాల్గొనుటకు ఆసక్తి ఉన్నచో వారు మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, సోమాజీగూడ బ్రాంచ్ వారిని సంప్రదించవచ్చు. వారు ఫెసిలిటేటింగ్ సెంటర్‌గా అవసరమైన ఏర్పాట్లు చేస్తారు. **ఒ)** తదుపరి వివరాలకు సంప్రదించండి: కెనరా బ్యాంకు, మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, సోమాజీగూడ (ఫోన్ నెం. 040–23436914/915), ఇ–మెయిల్ ఐడి: cb4928@canarabank.com లేదా సర్వీసు ప్రొవైడరు **M/s PSB అలియన్స్ లిమిటెడ్ (ebkray),** వెబ్‌సైట్: **https://ebkray.in** సంప్రదించుటకు నెం.+91 7016716557, మొబైల్: 9510974587.

**ప్రత్యేక సూచన/హెచ్చరిక:** బిడ్డర్ల స్వంత ఆసక్తి దృష్ట్యా ఆఖరి నిమిషాలు/క్షణాలలో బిడ్డింగ్ మానుకోవలెను. బిడ్డరు లేదా విక్రయదారు విషయంలో ఏదేని లోపాలు/వైఫల్యాలకు (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం వగైరా) కెనరా బ్యాంకు గాని లేక సర్వీసు ప్రొవైడరు గాని బాధ్యులు కాజాలరు. అటువంటి సంకట పరిస్థితిని తప్పించుకొనుటకు, వేలములో విజయవంతంగా పాల్గొనుటకు వీలుకలిగే విధముగా కావలసిన బ్యాకప్, విద్యుత్ సరఫరా మరియు అటువంటి అనిచ్ఛిత స్థితిని వారు ఎదుర్కొనే విధంగా కావలసిన ఇతర అవసరమైన ఏర్పాట్లు/ప్రత్యామ్నాయాలు బిడ్డర్లు ఏర్పాటు చేసుకోవాలని కోరడమైనది.

**తేది: 06-09-2024, ప్రదేశం: హైదరాబాద్** **సం/– అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.**